# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.07.11.2024.

## నున్న పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు.

ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు నార్త్ డివిజన్ పరిదిలోని నున్న పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లోని రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెడు నడత కలిగిన వ్యక్తుల వివరాల గురించి, ఈ పహారా బీట్ల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చెడు నడత కలిగిన వ్యక్తులపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఇన్స్పెక్టర్ గారికి పలు సూచనలు ఇచ్చారు.

ఎవరైనా తప్పు చేస్తే సహించేది లేదని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, సోషల్ మీడియా ద్వారా ఇతరులను వేధించడం, పరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా చేయకూడదని, అట్లు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపినారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు సిబ్బందితో మాట్లాడుతూ ..... స్టేషన్ కు వచ్చిన బాధితులతో మర్యాదగా వ్యవహారిస్తూ వారి సమస్యలను త్వరితగతిన చట్టపరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద నుండి వచ్చే పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. పెండింగ్ కేసులను తగ్గించాలి అని, బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై దృష్టి సారించాలని, సైబర్ నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

అదే విధంగా అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి నిఘా పెంచి వాటి పై పూర్తిస్థాయి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నిర్మానుష ప్రదేశాలు మరియు పరిసర ప్రాంతాలలో తిరుగు అనుమానస్పద వ్యక్తులపై, గంజాయి విక్రయ మరియు సేవించు వ్యక్తులపైన అదేవిధంగా చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చెయ్యాలని, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితో పాటు నున్న ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు

* * *